సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
epaper.manachourasta.com
# మన చౌరాస్తా
The Complete News way
సంపుటి : 02 | సంచిక : 164 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 08 నవంబర్ 2025 | పేజీలు : 04

## వందేమాతరం @ 150
2 లో





## మత్స్యకారుల అభివృద్ధికి కృషి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- చేప పిల్లల పంపిణీ షురూ..

మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తోందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లాలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి ఆయన ప్రారంభించారు.

3



## తుపాను బాధితులను ఆదుకోవాలి

- దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి
- సీపీఐ జాతీయ నేత చాడ

3





# వందేమాతరం...

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా గీతాలాపన

**జనగామ, మన చౌరాస్తా :**

స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు జనగామ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్షలోమ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



### జనగామ మార్కెట్లో...

మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి వుతున్న సందర్భన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అధికారులు, వ్యాపారులు హమాలీలు, దడువాయిలు అందరి సమక్షంలో వందేమాతరం గీతాలాపన చేశారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఏఎంసీ సూపర్ వైజర్ బొట్ల శ్రీనివాస్, వ్యాపారులు శర్విరాల ఉపేందర్, రమేష్, హమాలీ సంఘం నాయకులు రాజు, వీరస్వామి, సోమయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



### కొమురవెల్లి ఎంపీడీవో ఆఫీస్లో...

కొమురవెల్లి, మన చౌరస్తా : స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేడుక సందర్భంగా శుక్రవారం కొమురవెల్లి ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ ఉద్యమ మహనీయులకు నూతన ఎంపీడీవో బండి లక్ష్మప్ప నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ఎంపీడీవో బండి లక్ష్మప్ప మాట్లాడుతూ 'దేశం నాకేమిచ్చిందని దూషించుట దోషం.. దేశానికి ఏమిస్తే తీరును రుణ శేషం తీరుతుంది..' అని యువత ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస వర్మ, కొమురవెల్లి పంచాయతీ సెక్రెటరీ హరి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బొచ్చు ఎల్లయ్య, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### బచ్చన్నపేట ఆస్పత్రిలో...

బచ్చనపేట, మన చౌరాస్తా : భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని ఐక్యతను పెంపొందిస్తున్న జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా నిర్వహించి గీతాన్ని ఆలకించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సెల్లా, డాక్టర్ దీప్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ ఉమా, డాక్టర్ ఆదిలక్ష్మి, డాక్టర్ ప్రసన్న కృష్ణ, డాక్టర్ కాంతి స్వరూప్, సూపర్ వైజర్ జిలానీ, అనురాధ, అనామిక ఫార్మసిస్ట్ శ్రీనివాస్, సుకన్య పాల్గొన్నారు.





# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్


**కొమురవెల్లి, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామ నిరుపేద రెడ్డి సామాజిక వర్గ కుటుంబానికి చెందిన పెద్ది సంతోష్ రెడ్డికి ప్రమాదవశాత్తు కాలు విరగడంతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు అయ్యింది. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి రూ. 60 వేలను మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి, వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్, విజయ డైరీ చైర్మన్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .



# కడవేరుగు రోడ్డుకు మరమ్మతులు చేయరు..?

## సీపీఐ జిల్లా నేత అశోక్

**చేర్యాల, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కడవేరుగు-నాగపురి రహదారి కోతలకు గురై ప్రమాదాలకు నిలయంగా మారిందని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. శుక్రవారం కోతకు గురైన రోడ్డును సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల పట్టణ కేంద్రం నుండి కడవేర్గునాగపురి గ్రామానికి వెళ్లే రహదారి ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో నిత్యం రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డు ఇరువైపులా, మధ్య భాగంలో గుంతలు ఏర్పడి నీరు నిండిపోవడంతో వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురై ఎంతో మందికి గాయాలైన సంఘటనలు నెలకొన్నాయి. ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాల కారణంగా రహదారి కోతకు గురవడంతో రాత్రి వేళల్లో ఆదమరిస్తే అంతే అని వాహనదారులు బెంబేలు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి గుంతలమయమైన రహదారికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, వలబోజు నర్సింహాచారి, నంగి కరుణాకర్, నర్సిరెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తుపాను బాధితులను ఆదుకోవాలి

- దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి
- దేశానికి కేరళ ఆదర్శం
- సీపీఐ జాతీయ నేత చాడ వెంకట రెడ్డి



బీమదేవరపల్లి, మన చౌరాస్తా : మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని వాటిలో ప్రధానంగా బీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణ నష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి బాధితులందరికి నష్ట పరిహారం చెల్లించాలని, వరద ప్రభావంతో దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బీమదేవరపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం కారణంగా అత్యంత భారీ వర్షాలు కురియడంతో హనుమకొండ జిల్లాలో మరియు బీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, వరద ప్రభావంతో దేవాదుల ప్రాజెక్టు పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. కొత్తపల్లి వరద ప్రభావంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా కాకుండా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట పొలాల్లో ఇసుక మేటలు తేలి రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేల ప్రకటించిందని, ఆ పంట నష్టం ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టు తరిగతిన పూర్తి చేసి పంటలకు సాగు నీరు అందించాలని, ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించి, పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దేశానికి కేరళ ఆదర్శం..

పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదర్శమని చాడ వెంకట రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పాలన ఉంటే ఏమిటో కేరళ ప్రభుత్వం చూపించి, నిరూపించిందని, కేరళలో పేదరిక నిర్మూలనకు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అమోగమని, విద్య, వైద్య రంగంలోనే కాకుండా సుపరిపాలనలో కేరళ దేశంలో ముందంజలో ఉందని చాడ తెలిపారు.

## సీపీఐ వందేళ్ల జాతన..

సీపీఐది వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని, అధికారం ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్ జాత జరుగునని తెలిపారు. ఈ బస్సు జాత నవంబర్ 18 తేదీన బీమదేవరపల్లి మండలంలోని మాణిక్య పూర్ గ్రామానికి చేరుకొని అక్కడి నుండి హనుమకొండ జిల్లాలో బస్సు జాత ప్రారంభం అయి 19వ తేదీన పరకాలలో ముగించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లనుందని తెలిపారు. ఈ బస్సు జాతను పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామచంద్ర రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అదరి రమేష్, నాయకులు చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# మత్స్యకారుల అభివృద్ధికి కృషి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం
- చేప పిల్లల పంపిణీ షురూ..

స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా : రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తోందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లాలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్టేషన్ఘన్పూర్, గండిరామరాం రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. జిల్లా లోని మొత్తం 736 చెరువులు, 9 రిజర్వాయర్లలో 2.72 కోట్ల చేప పిల్లల విడుదల లక్ష్యం కాగా.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఆర్డీ ఓ వెంకన్న, జిల్లా మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్, డీపీవో, తహసీల్దార్ జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**కొమురవెల్లి మన చౌరస్తా:** బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, మెంబర్ టి.సురేందర్ వారి వారి కుటుంబ సభ్యులతో శుక్రవారం కొమురవెల్లి మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వెంకటేష్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, తహసీల్దార్, ఎస్సై రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో ఆలస్యం వద్దు

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం పరిశీలించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించి... ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు. సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రంలో ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఫణి కుమార్ ఉన్నారు.

# శ్రీసోమేశ్వర ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న



**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి లో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ ఈవోగా భాగం లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్యత స్వీకరించారు. ప్రస్తుతం లక్ష్మీ ప్రసన్న లింగాల ఘణపురం మండలం నవాబుపేట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటి వరకు పాలకుర్తి దేవాలయం ఇన్చార్జి ఈవోగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఈవో సల్వాది మోహన్ బాబు పని చేశారు.

# రైతులతో వరంగల్ కలెక్టర్ సమావేశం

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఏర్పాటు చేయనున్న 163 జి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన గీసుగొండ మండలం ఉకల్, బొడ్డు చింతలపల్లి గ్రామాల రైతులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్వో విజయలక్ష్మిలతో కలసి భూ నిర్వాసితులతో ఆర్బిట్రేషన్ నిర్వహించారు. ఈ ఆర్బిట్రేషన్ లో భూమి కోల్పోయిన ఉకల్ గ్రామ రైతులు 7 గురు, బొడ్డు చింతలపల్లి 13 మంది రైతులతో ఆర్బిట్రేషన్ నివహించగా, వారికి నష్టపరిహారం త్వరగా అందించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ ఆర్బిట్రేషన్కు వరంగల్ ఆర్డీవో సుమ, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.



# రొమాంటిక్ సాంగ్‌లో..

# అనసూయ

ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మి, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది.వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.